# లోహం - ప్రలోభం

పల్లవి : లోహం పేరు వింటే ......... ఏదో గుర్తుకొస్తుంది

లోహం మోహం ప్రలోభం భోగం ..2..

అన్నీ ప్రత్యామ్నాయ పదాలే.... ..లోహం..

పల్లవి : లోహం పేరు వింటే ......... ప్రలోభం గుర్తుకొస్తుంది

చరణం: బంగారం వెండి ప్లాటినం

విలువైన లోహాలే భువిలో ..బంగారం..

ఆ లోహాల వ్యాపారానికి

ప్రలోభాలు చేస్తుంటారు

ప్రలోభం అంటే లోభం

ప్రలోభం పోతే లాభం ..లోహం..

పల్లవి : లోహం పేరు వింటే ......... మోహం గుర్తుకొస్తుంది

చరణం: నగలూ ఆభరణాలకు

మోహాలు వల వేస్తుంటారు ..నగలూ..

మోహాలకై దిగజారి

స్నేహాలు వదిలేస్తుంటారు

మోహం అంటే రోగం

మరి మోహం పోతే మోదం ..లోహం..

పల్లవి : లోహం పేరు వింటే ......... భోగం గుర్తుకొస్తుంది

చరణం: లోహాలుండును ఖనిజంలో

ఖనిజాలుండును భూమిలో ..లోహాలు..

రాజ భోగాలు పొందుటకు

ఆ గనులు దోచుకుంటుంటారు

భోగం అంటే సౌఖ్యం

మరి భోగం పోతే శోకం ..లోహం..


NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com



రచన
వి.నాగమూర్తి